بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 21.08.2020 (Telugu)**

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన అనుచరులు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి గారి సేవలు, విశిష్టతల ప్రస్తావన.

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 21.08.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించారు:

బద్రి అనుచరులలో నేడు ప్రస్తావించుచున్న అనుచరుని పేరు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ గారి తండ్రి పేరు అవామ్ బిన్ ఖువైలద్ కాగా, తల్లి పేరు సఫియా బిన్త్ అబ్దుల్ ముత్తలిబ్. సఫియా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మేనత్త అవుతుంది. హజ్రత్ జుబైర్ హజ్రత్ ఖదీజా గారి సోదరుడి కుమారుడు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ గారి కుమార్తె అయినా హజ్రత్ అస్మాతో హజ్రత్ జుబైర్ వివాహం జరిగింది. అలా హజ్రత్ జుబైర్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలు తోడు అల్లులు అయ్యారు. జుబైర్ తన కుమారుడి వలన అబ్దుల్లాహ్ అని పిలిపించుకునే వారు, కాని జుబైర్ తల్లి గారైన హజ్రత్ సఫియా తన సోదరుని పేరు ఆధారముగా జుబైర్‌ను అబూ తాహిర్ అని పిలుచుకునేవారు, కాని జుబైర్‌కు తన కుమారుడి వలన పిలిపించుకునే పేరు అబ్దుల్లాహ్‌నే కలిసి వచ్చింది, ఫలితముగా ఆ పేరుతోనే వారు ప్రాముఖ్యతను సంతరించుకున్నారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ ఇస్లాం స్వీకరించిన తరువాత హజ్రత్ జుబైర్ ఇస్లాంను స్వీకరించారు. ఇస్లాంను స్వీకరించిన వారిలో జుబైర్ నాలుగు లేదా ఐదవ వ్యక్తి. హజ్రత్ జుబైర్ 12 సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకరించారు. కొన్ని కథనాలలో 8 సంవత్సరాల వయస్సులో అని, మరికొన్ని కథనాలలో 16 సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకరించారని పేర్కొనడం జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జీవితంలోనే స్వర్గపు శుభవార్తనిచ్చిన 10 మందిలో హజ్రత్ జుబైర్ ఒకరు. హజ్రత్ ఉమర్ తన మరణంనకు ముందు తన తరువాత ఖలీఫాను ఎన్నుకొనుటకు ఏర్పాటు చేసిన ఆరుగురు సభ్యుల కమిటిలో జుబైర్ ఒకరు.

హజ్రత్ జుబైర్ తండ్రి చినిపోయినందున వారి పిన్నాన నౌఫిల్ బిన్ ఖువైలద్ జుబైర్‌ను పెంచి పోషించాడు. మొత్తానికి హజ్రత్ జుబైర్ ఇస్లాంను స్వీకరించినప్పుడు వారిని ఇస్లాంనుండి దూరం చేసి తిరిగి అవిశ్వాసులలో కలుపుకోవడం కోసం వారి పిన్నాన్న వారిని ఒక చాపలో చుట్టి అందులో ప్రొగ పెట్టేవాడు. కాని జుబైర్ మాత్రం ఇకపై నేను ఎన్నడు అవిశ్వాసులలో తిరిగి చేరను అని భీష్మించి కుర్చున్నారు.

హజ్రత్ జుబైర్ ఎబిసీనియా వైపు రెండు సార్లు ప్రస్థానం చేశారు. ఆ తరువాత ప్రస్థానం చేసి మదీనా చేరుకున్నప్పుడు వారు ముంజిర్ బిన్ ముహమ్మద్ గృహంలో బస చేశారు. హజ్రత్ జుబైర్ గారి శ్రీమతి అయినా హజ్రత్ అస్మా ఈ విధముగా ఉల్లేఖించారు: నేను మక్కా నుండి ప్రస్థానం చేస్తూ మదీనాకు బయలు దేరునప్పుడు నేను గర్భవతిని. మరల వారిట్లు తెలిపారు: నేను ఖుబాలో బస చేశాను. అక్కడే అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ జన్మించాడు. ఆ తరువాత నేను ఆ బాలుడిని తీసుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. హుజూర్ (స) ఆ బాలుడిని తమ ఒడిలోకి తీసుకున్నారు. ఆ తరువాత హుజూర్ (స) ఒక ఖర్జూర పండును తెప్పించి దానిని

మొత్తగా నమిలారు. ఆపై ఆ ఖర్జూర రసాన్ని ఆ బాలుడి నోటిలో పోసారు. అలా మొట్ట మొదట ఆ బాలుడి కడుపులోకి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమిలిన శుభప్రదమైన ఖర్జూరపు రసం వెళ్ళింది, ఆ తరువాత ఆ మొత్తటి ఖర్జూరమును కూడ ఆ బాలుడి నోటిలో పెట్టి అతని ఉజ్వల భవిషత్తుకై దుఆ చేశారు. ఆ బాలుడు ఇస్లాంలో జన్మించిన మొదటి బాలుడు. తమ కుమారులు కూడ అమరులు కావాలనే ఉద్దేశంతో హజ్రత్ జుబైర్ తన కుమారులకు అమరులైన అనుచరుల పేర్లను పెట్టుకున్నాడు.

హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యబ్ ఇలా ఉల్లేఖించారు: దైవ మార్గములో ఖడ్గమును తన ఒరలో నుండి బయటికి తీసిన మొదటి వ్యక్తి హజ్రత్ జుబైర్ బిన్ అవామ్‌యే. ఒకసారి హజ్రత్ జుబైర్ మక్కాలోని ముతాబిఖ్ అనే లోయలో విశ్రమించుచుండగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చినారనే కేకలు ఒక్కసారిగా వినిపించాయి. వెంటనే వారు తమ ఖడ్గమును ఒరలో నుండి బయటికి తీస్తూ ఆ ప్రాంతం నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్న ప్రాంతం వైపు పరుగులు తీశారు. అంతలోనే మార్గ మధ్యలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఎదురు పడుతూ జుబైర్ ఆగుము ఏమైంది?, జుబైర్ ఆగుము ఏమైంది? అని ఆపుటకు ప్రయత్నించారు. అప్పుడు జుబైర్ " మిమ్ములను హతమార్చినట్లు ఒకరి కేకలు వినిపించాయి, అందుకే పరుగెత్తుచున్నాను" అని సమాధాన మిచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ నన్ను హతమార్చినచో నీవు ఏమి చేయగలవు? అని ప్రశ్నించారు. అప్పుడు జుబైర్ "దేవుని ప్రమాణం! నేను మక్కా వారందరిని హతమార్చుతాను " అని సమాధానమిచ్చారు. ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుబైర్ కొరకు ప్రత్యేకించి దుఆలు చేశారు. మరొక కథనములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జుబైర్ ఖడ్గము కొరకు కూడ దుఆ చేశారని గలదు.

హజ్రత్ జుబైర్ బదర్ మరియు ఉహద్ యుద్ధాలే గాకా ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు పాల్గొన్నారు. ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నిలకడగానే ఉన్నారు. హుజూర్ తో మరణంపై బైఅత్ చేశారు. మక్కా విజయ సందర్భములో ముహాజిర్ల యొక్క మూడు పతాకాలలో ఒక పతాకం హజ్రత్ జుబైర్ చేతిలోనే ఉండెను. బదర్ యుద్ధ సమయంలో కేవలం ఇద్దరు మాత్రమే గుర్రపు సవారీలు ఉండగా, వారిలో హజ్రత్ జుబైర్ ఒకరు. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ గంధపు మరియు పసుపు రంగుల సమ్మేళనపు తలపాగను ధరించడం వలన త్వరగా గుర్తించ బడేవారు. వారిని చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "దేవదూతలు కూడ జుబైర్‌ను పోలినట్లుగానే అవతరించారు" అని తెల్పినారు. అనగా సహాయ సహకారముల కొరకు అల్లాహ్ తాలా పంపిన దేవదూతలు కూడ ఆ రంగుతో కూడిన తలపాగలనే ధరించి యుద్ధం చేశారు.

హజ్రత్ జుబైర్ ఇలా తెల్పినారు: బదర్ యుద్ధం రోజున ఉబేదహ్ బిన్ సయీద్‌తో నేను తలపడ్డాను. అతడు శరీరం నిండా ఆయుధాలను ధరించి వచ్చాడు, కేవలం కన్నులు మాత్రమే కనిపిస్తున్నాయి. అతనిని అబూ జాతుల్ ఖర్ష్ అని కూడ పిలుస్తారు. నేనే అబూ జాతుల్ ఖర్ష్‌ను అని అతడే స్వయముగా పరిచయం చేసుకున్నాడు. అతని పేరు వినగానే నేను వేగంగా ఒక భర్చితో అతనిపై దాడి చేశాను. అతని కన్నులను గాయపర్చగా అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరల హిష్షామ్ ఇలా తెలిపారు. హజ్రత్ జుబైర్ తన కాళ్ళను అతనిపై పెట్టి బలంగా ఆ భర్చిని అతని శరీరంలో నుండి బయటికి లాగగా దాని రెండు కొనలు వంగి ఉన్నాయి అని జుబైర్ అన్నట్లు నాకు ఒకరు తెలిపారు. అంత బలంగా అతనిపై ధాడి చేయడం జరిగింది. మరల ఉర్వాహ్ ఇలా అన్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ భర్చిని హజ్రత్ జుబైర్ నుండి తెప్పించుకున్నారు. హజ్రత్ జుబైర్ హుజూర్ (స)కు ఆ భర్చిని ఇచ్చారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ఆ భర్చిని మరల జుబైర్ తిరిగి తీసుకున్నాడు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ ఆ భర్చిని అడుగగా, హజ్రత్ జుబైర్ ఆ భర్చిని వారికి ఇచ్చారు. హజ్రత్ అబూబకర్ మృతి చెందినప్పుడు ఆ భర్చిని మరల జుబైర్ తీసుకున్నాడు. కాని హజ్రత్ ఉమర్ అడుగగా వారికి ఇచ్చాడు. మరల హజ్రత్ ఉమర్ మృతి చెందినప్పుడు ఆ భర్చిని హజ్రత్ జుబైర్ తిరిగి తీసుకున్నాడు కాని హజ్రత్ ఉస్మాన్ ఆ భర్చిని అడిగి తీసుకున్నారు. హజ్రత్ ఉస్మాన్ అమరులైనప్పుడు ఆ భర్చి హజ్రత్ అలీ కుటుంబీకుల వద్దకు చేరింది. ఆ

తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ ఆ భర్చిని తీసుకున్నారు. అలా ఆ భర్చి వారి అమరత్వం వరకు వారి వద్దనే ఉండిపోయింది.

హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ ఇలా తెల్పినారు: ఉహద్ యుద్ధం రోజున నా కొరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ తల్లిదండ్రులను గుర్తుచేసుకున్నారు. అనగా హుజూర్ (స) నా తల్లి దండ్రులు నీకు అంకితమగును గాకా! అని అన్నారు. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు: ఖందఖ్ యుద్ధం రోజున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ప్రతి ప్రవక్తకు ఒక అనుకరుడు ఉంటాడు. నా అనుకరుడు మాత్రము జుబైర్ " అని తెలిపారు.

హుజూర్ అన్వర్ ఇలా తెల్పినారు: ఖైబర్ యుద్ధంలో యూదుల ప్రముఖ నాయకుడు మర్‌హబ్ హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమా చేతిలో హతుడైనాడు. అప్పుడు మర్‌హబ్ సోదరుడు యాసిర్ యుద్ధ మైదానంలోకి వచ్చి మన్ యుబారిజ్ అనగా నాతో ఎవరు పోటి పడుదురు?అని గట్టిగా అరిచాడు. హజ్రత్ జుబైర్ అతనితో పోరాడుటకు ముందుకు వెళ్ళెను. అప్పుడు హజ్రత్ సఫియా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్! ఈ రోజు నా కుమారుడు అమరుడవుతాడు అని నాకు అనిపిస్తుంది అని తన అభిప్రాయమును తెలుపగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం లేదు, లేదు, ఈ రోజు నీ కుమారుడు అతనిని వధించును అని తెల్పినారు. హజ్రత్ జుబైర్ యాసిర్‌తో పోటి పడుటకు వెళ్ళగా ఆ పోటీలో యాసిర్ హతుడయ్యేను. హజ్రత్ హాతిబ్ బిన్ బల్తఅత్ అను అనుచరుడు ఒక మహిళ ద్వారా మక్కా అవిశ్వాసులకు ఒక రాజ రహస్యంను వ్రాసి పంపిన లేఖను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంతో తీసుక వచ్చిన ముగ్గురు వ్యక్తులలో హజ్రత్ జుబైర్ కూడ ఒకరు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతి కర్రతో హుబుల్ అనే విగ్రహాన్ని కొట్టగా అది క్రిందపడి పగిలి పోయింది. ఆ సందర్భములో హజ్రత్ జుబైర్ అబూ సుఫ్యాన్‌ను చూస్తూ చిరునవ్వు చిందించెను. ఆపై ఇలా అన్నారు. అబూసుఫ్యాన్ నీకు గుర్తున్నదా! ఉహద్ రోజున ముసల్మానులు గాయాలతో బాధపడుచూ ఒక వైపు కూర్చుకొని ఉండగా మీరు గర్వముతో అఅల్ హుబుల్ అఅల్ హుబుల్ అని అనగా హుబుల్ గొప్పది హుబుల్ వైభవమైనది అని నినాదించారు కదా, మీ దృష్టిలో హుబులే ఉహద్ రోజున మీకు విజయాన్ని చేకూర్చినది కదా!. కాని ఈ రోజు చూడుము అది ముక్కలు ముక్కలై మీ ముందు క్రిందపడి యున్నది అని అనెను. అందుకు అబూసుఫ్యాన్ జుబైర్ ఆ విషయాలను వదిలివేయుము. ఒకవేళ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుడు కాకుండా మరొక దేవుడు ఉన్నచో ఈ రోజు మేము చూస్తున్న దృశ్యం ఎన్నడు చూసేవారము కాదు. కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుడే నిజమైన దేవుడనే విషయం మాకు అర్థమైంది అని సమాధాన మిచ్చాడు.

సిరియాపై విజయం సాధించిన తరువాత హజ్రత్ అమర్ బిన్ ఆస్ నాయకత్వంలో ఈజిప్ట్‌పై ధాడి చేశారు. ఈజిప్ట్‌ను జయించిన తరువాత హజ్రత్ అమర్ బిన్ ఆస్ ఫస్తాత్ యొక్క కోటలను ముట్టడించడం జరిగింది. కాని కోటల పటిష్టత మరియు తక్కువ సైనికులను చూసి హజ్రత్ అమర్ బిన్ ఆస్ హజ్రత్ ఉమర్‌కు సైన్యాన్ని సహాయం కొరకు పంపించమని కోరగా, హజ్రత్ ఉమర్ 10వేల మంది సైన్యాన్ని నలుగురు నాయకులను పంపించారు. ఆపై ఆ నలుగురు నాయకులలో ఒక్కొక్కరు వెయ్యి మంది సైన్యంతో సమానం అని కూడ వ్రాసి పంపారు. వారిలో హజ్రత్ జుబైర్ కూడ ఒకరు. వీరు చేరుకోగానే హజ్రత్ అమర్ బిన్ ఆస్ కోటల ముట్టడి బాధ్యతలను వారికి అప్పగించారు. స్వయముగా వారు మాత్రం గుర్రంపై కూర్చొని కోట చుట్టు తిరిగి వచ్చారు. సైన్యాన్ని సిద్ధం చేశారు, గుర్రపు సైన్యాన్ని ఒకవైపు, సాధారణ సైన్యాన్ని మరోవైపు నియమించారు. ఫిరంగ్‌ల ద్వారా కోటపైకి పెద్ద పెద్ద రాళ్ళను విసరడం చేశారు. అలా 7 నెలల వరకు ముట్టడి కొనసాగింది. విజయమా అపజయమా తేల్చలేక పోవుచున్నారు. హజ్రత్ జుబైర్ ఒకరోజు ఇలా అన్నారు: ఈ రోజు నేను ముసల్మానుల కొరకు బలి అవుతాను అని ప్రకటించి నిచ్చెన వేసుకొని ఖడ్గమును చేతపట్టుకొని కోటపై ఎక్కడం ప్రారంభించారు. కొందరు అనుచరులు కూడ వారికి సహకరించారు. కోటపైకి చేరుకోని ఒక్కసారిగా అందరు అల్లాహ్ అక్బర్ అని గట్టిగా నినాదం చేశారు. వారితో పాటు మిగిలిన సైన్యం కూడ గట్టిగా నినాదం చేసింది. దాని ఫలితముగా కోటలో ఉన్న భూమి చలించింది.

ముసల్మానులు కోటలోకి చేరుకున్నారని క్రైస్తవులు భావించి, భయభ్రాంతులకు గురైనారు. ఆపై అటు ఇటు పారిపోవడం ప్రారంభించారు. హజ్రత్ జుబైర్ కోటపై నుండి క్రిందికి దిగి కోట ద్వారములు తెరిచారు. ఫలితముగా సైన్యం మొత్తం కోటలోకి ప్రవేశించింది. హజ్రత్ జుబైర్ ప్రస్తావనం ఇంకా కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్ వచ్చే జుమాలో ప్రసంగిస్తాను.

తరువాత హుజూర్ అన్వర్ ఇలా తెల్పినారు: ఇప్పుడు నేను కొన్ని అంత్యక్రియ ప్రార్థనలు చదివించెదను. వీరి సద్గుణములను కూడ తెలుపుతాను. ప్రస్తావించబడనున్న మొదటి అంత్యక్రియ ప్రార్థన మి'రాజ్ అహ్మద్ షహీద్ గారిది. వీరు మహ్మూద్ అహ్మద్ ఆఫ్ డోగ్రి గార్డెన్ జిల్లా పిశావర్ గారి కుమారులు. వీరిని అహ్మదియ్యా సంస్థ వ్యతిరేకులు ఆగస్టు 12వ తేదీన రాత్రి 9 గం॥లకు వారి మెడికల్ స్టోర్ వద్ద కాల్చి చంపారు. ఇన్నాలిల్లాహి వఇన్నా అలైహి రాజివూన్.

నేటి పరిస్థితులలో పాకిస్తాన్‌తో పాటు ప్రపంచవ్యాప్తముగా ఉన్న ఇతర దేశ జమాఅత్ సభ్యులందరు దుఆలపై ప్రత్యేక దృష్టిని సారించాల్సిన అవసమున్నది. రబ్బి కుల్లి షైఇన్ ఖాదిముక రబ్బి ఫహ్ఫుజ్‌ని వన్‌సుర్నీ, వర్‌హమ్‌ని. అల్లాహుమ్మ ఇన్నా ఇన్నా నజ్అలుక ఫీనుహూరిహిమ్ అనవూజుబిక మిన్ షురూరిహిమ్, దురూద్ షరీఫ్ అధికముగా చదవవలెను. ఈ దుష్టుల నుండి అల్లాహ్ తఆలా ప్రతి అహ్మదీయుణ్ణి రక్షించుగాక! వీరు శత్రుత్వములో పెరుగుతున్న కొద్ది మనము అత్యధికంగా అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లవలసిన అవసరమున్నది.

అదే విధముగా హుజూర్‌అన్వర్ గారు చిరంజీవి అదీబ్ అహ్మద్ నాసిర్ మురబ్బి సిల్సిల మరియు గౌ॥ హమీద్ అహ్మద్ షేఖ్ గార్ల విశిష్టతలను ప్రస్తావించుచూ వారు కరుణించబడుటకు దుఆలు చేశారు. జుమా తరువాత పరోక్ష జనాజ నమాజ్ చదువించెదను అని తెల్పినారు.

**అల్ హందులిల్లాహి నహ్మదుహూ వనస్తఈనుహూ వనస్తఘ్ఫిరుహూ వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్ది హిల్లాహు ఫలా ముజిల్ల లహూ వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహూ వనష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహూ వ రసూలుహూ. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |